అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 238 | 08-10-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2 లో..

## పత్తి రైతులకు అండగా ఉంటాం

- సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు

పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు.

## తక్షణ వ్యూహాలకు ప్రణాళికలు

- బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ
- మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష
- అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ

2 లో..

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.





## పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

### 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

వార్త 2లో



## నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు
మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

వార్త 2లో

## ఖమ్మం పరిశుభ్రత బాధ్యత ప్రజలదే

- నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం
- ప్రజలకు మంత్రి తుమ్మల సూచన

ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు.



వార్త 2లో

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### ప్రకటించిన నోబెల్ కమిటీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డను సంయుక్తంగా గెలుచుకున్నారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు
ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు

వార్త 2లో

## రూ.300 కోట్ల దాల్ ట్రేడ్ కేసు

### తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

## నవీన్ యాదవ్ వైపే మొగ్గు

### అధిష్టానానికి పేరు సిఫార్సు
### పోటీ నుంచి తప్పుకున్న బొంతు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.



వార్త 2లో

## చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి
మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



2 లో..

## పొన్నం, అడ్లూరి మధ్య వ్యవహారం

పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం
సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్
కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి



## కొమురం భీమ్ ఆశయ సాధనకు కృషి

ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం
వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క

వార్త 2లో

## పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

### 12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

### ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి

### ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం

### వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు.

## ఖమ్మం పరిశుభ్రత బాధ్యత ప్రజలదే

### నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

### ప్రజలకు మంత్రి తుమ్మల సూచన

ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి

ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. అయితే, ఉన్నతమైన చదువులు చదివితే ఆ కుటుంబం పేదరికాన్ని వీడుతుంది అని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. నగర వాసులకు హైదరాబాద్, అమెరికా కంటే మంచి చదువు ఖమ్మం నగరానికి వస్తుంది అని భరోసా ఇచ్చారు. పోలీసులకు సూచించా పార్టీల పరంగా పోలీసులు ఎవరి పైనా కేసులు పెట్టొద్దని.. అలాగే, రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇండ్ల అయినా కొంత తీసుకోక తప్పదు అన్నారు. బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు, ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతుంది.. ఇంకా రెండు మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డినీ అడిగి తీసుకుని వస్తాను.. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి, ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# తక్షణ వ్యూహాలకు ప్రణాళికలు

### బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

### మంత్రులు అధికారులతో

### సిఎం రేవంత్ సమీక్ష

### అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగు తున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింగ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింగ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

### సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి

### కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి. రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

### 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్కి పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

## దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

నెల్లూరు, అక్షరకలం ప్రతినిధి

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు తెలిపారు. రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహారించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులని దూషించడం సరికాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. అలాంటి వారిపై చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలోనే ఉందని గుర్తుచేశారు. మనదేశ కీర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులుపై రెండేళ్లలోపే విచారణ జరగాలని చెప్పారు. ప్రభుత్వాలు కోర్టుల సంఖ్యలు పెంచి, జడ్జీలని నియమించాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.

## పొన్నం, అడ్లూరి మధ్య వ్యవహారం

### పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం

### సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్

### కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

## ఉప్పాడ మత్స్యకార సమస్యలు పరిష్కర్ కోసం కమిటీ వేసిన ప్రభుత్వం

అమరావతి,

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పరిశ్రమలు, మత్స్య శాఖ కమిషనర్లు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉంటారు. వీరితోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్ ద్వారా నామినేట్ అయ్యే మత్స్యకార వర్గానికి చెందిన సభ్యులు ఈ కమిటీలో ఉండనున్నారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ కమిటీ కృషి చేయనుంది. మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# బంగారం ధరలు మరింత ప్రియం

## మళ్లీ పెరిగిన పది(గ్రాముల ధర

హైదరాబాద్,

బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.

# 60కోట్ల మోసం కేసులో విచారణ

## ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి



ముంబై,

ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి షాక్

## మద్యం కేసులో ముందస్తు బెయిల్ నిరాకరణ

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసింది. ఈ మేరకు మోహిత్ రెడ్డి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. సుదీర్ఘ వాదనల అనంతరం ఇవాళ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తుడా చైర్మన్‌గా ఉండగా మద్యం ముడుపులు తరలించేందుకు అధికార వాహనాలు వాడారనేది తనపై ఆరోపణలు ఉన్నాయి. తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు కేసులో ఇరికించారని, దర్యాప్తుకు సహకరిస్తానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని మోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలు పరిగణనలోకి తీసుకొని తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టను ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టి న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

## పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్

## తగు చర్యలు తీసుకోవాలసి ఇసిని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,

తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.
అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

# దేశం నివ్వెర పోయే ఘటన

## చీఫ్ జస్టిస్‌పై దాడి అత్యంత హేయం

న్యూఢిల్లీ,



దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై మదం తలకెక్కించుకున్న ఓ న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి. ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓ న్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్పడడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించక పోయివుంటే..దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా డుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. కర్తవ్య కార్యాచరణెళి వైవిధ్యభరిత భారతావనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.

# 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

## ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

నంద్యాల,



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత





టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.



# ఊరూరా నారావారి నాటు సారా

## మొలకల చెరువు ఘటనతో అడ్డంగా బుక్

## కడప ఎంపి అవినాశ్ రెడ్డి విమర్శలు



అమరావతి,

:నకిలీ మద్యం వ్యవహారంపై కూటమి సర్కార్‌పై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.. నారావారి సారా ఏ స్థాయిలో అమ్ముతున్నారో ఇట్టే అర్థమయిపోతోందని మండిపడ్డారు. రాయలసీమ, కోస్తా ఆంధ్రాలో నకిలీ మద్యం కంపెనీలను ఏర్పాటు చేసి.. నారావారి ఎన్ బ్రాండ్ తో ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్న ఆయన.. మొలకలచెరువులో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి నకిలీ మద్యం సీజ్ చేశారని.. దీంతో టీడీపీ అడ్డంగాదొరికి పోయిందన్నారు. మొలకలచెరువులో తయారు చేస్తున్న మద్యాన్ని రాయలసీమకు మళ్లిస్తూ కృష్ణా జిల్లాలో తయారు చేస్తున్న నకిలీ మద్యాన్ని కోస్తాంధ్రకు తరలిస్తూ.. కోట్ల దండుకున్నారని.. ఇప్పటి వరకు 5,280 కోట్ల రూపాయల విలువైన అమ్మకాలు జరిగాయని అన్నారు.. ఇక, రాష్ట్రవ్యాప్తంగా 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల కేసులు అమ్ముడయ్యాయి అన్నారు అవినాష్ రెడ్డి.. ఏడాది కాలంలోనే ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేకుండా నకిలీ మద్యం అమ్మకాలు చేస్తున్నారు.. 5280 కోట్ల కుంభకోణానికి తెర లేపి, ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయినా.. ఈ ప్రభుత్వంకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.. ఇలాంటి ప్రభుత్వానికా మనం ఓటు వేశామని ప్రజలు భాధపడుతు, పశ్చాత్తాపపడుతున్నారని తెలిపారు.. నారావారి ఎన్ బ్రాండ్ సారాను అమ్మడం అంటే ప్రజల బలహీనత సొమ్ము చేసుకొని దెబ్బకొట్టారని ఆరోపించారు.. చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ తప్పు కప్పిపుచ్చుకోలేనిదిని, దీనికి భవిష్యత్తులో భారీ మూల్యం చల్లించుకోక తప్పదని జోస్యం చెప్పారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నకిలీ మద్యంతో సంబంధం లేదని తయారీదారుడు విడుదల చేసిన వీడియో చూస్తే ఇంకా అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. నిందితులను తప్పించడానికి అగ్ర నాయకత్వం కృషి చేస్తుందని వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు ..

# ఆప్ నేత కేజ్రీవాల్‌కు ఊరట

## ఢిల్లీ లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళా కేటాయింపు

న్యూఢిల్లీ,

ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్రం ఎట్టకేలకు అధికారిక నివాసం కేటాయించింది. ఇకపై 95, లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళాలో ఆయన ఉండనున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం గత ఏడాది అక్టోబరులో ఆయన సీఎం అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రులకు ప్రభుత్వ వసతి కేటాయించే నిబంధన లేదు. దీంతో ఆయన ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిత్తల్‌కు కేటాయించిన లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగళాలో తాత్కాలికంగా ఉంటున్నారు. ఈక్రమంలోనే గుర్తింపుపొందిన జాతీయ పార్టీ అధ్యక్షుడిగా కేజ్రీవాల్ కు తగిన నివాసం కేటాయించాలంటూ ఆప్ న్యాయపోరాటం చేసింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం నూతన బంగళాను కేటాయించింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన 35, లోధి ఎస్టేట్‌లోని బంగళాను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆప్ కోరింది. కానీ, దాన్ని జులైలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీకి కేటాయించింది. కేజ్రీవాల్‌కు ఇప్పుడు కొత్తగా కేటాయించిన ఇంట్లో గతంలో భాజపా నేత, జాతీయ మైనారిటీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పుర ఉండేవారు. నూతన నివాసాన్ని కేజ్రీవాల్ దంపతులు ఇప్పటికే పరిశీలించినట్లు సమాచారం. పక్కనే ఉన్న 97వ భవనంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఉంటున్నారు. ఇదిలాఉండగా.. సీఎంగా ఉన్నప్పుడు సివిల్ లైన్స్ ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఆరో నంబరు బంగళాను కేజ్రీవాల్ అధికార నివాసంగా ఉపయోగించేవారు. ఆ సమయంలో దానికి అనేక హంగులు చేసి పునర్నిర్మించారు. ఇందులో ఎంతో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా విమర్శలు గుప్పించింది. ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మలచుకుంది. ఇప్పుడు ఈ భవనాన్ని ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌గా మార్చాలని ఢిల్లీ లోని భాజపా ప్రభుత్వం యోచిస్తోంది.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని



శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్దీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

## కురుపాం గిరిజన పాఠశాలను పరిశీలించిన మంత్రి

**కురుపాం,**

పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కురుపాం గిరిజన పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై వైద్య, గిరిజన, సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. బాలికల అస్వస్థతకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనను సీఎం పర్యవేక్షిస్తున్నారని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

**అమరావతి,**

టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్‌లో నిన్న టమాటా ధరలు గరిష్ఠం రూ.18 కాగా.. కనిష్ఠం రూ.9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు. రోడ్లపై రెండో గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు వర్షాల వల్ల ఎగుమతి తగ్గిందన్న ఆయన.. ఎడతెరిపిలేని వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని తెలిపారు.

## సంతపేట మార్కెట్‌ను సందర్శించిన మంత్రి నారాయణ

**నెల్లూరు,**

నెల్లూరులోని సంతపేట మార్కెట్‌ను మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారులను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదం గురించి తనకు తెలియగానే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశానన్నారు. ప్రమాదానికి గురైన దుకాణాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. బాధితులకు పరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని వెల్లడించారు. మార్కెట్‌లో వ్యాపారులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

**రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం**

**వచ్చే మే నెల చివరి వరకు 28,946 మందికి లబ్ది**

**కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు**

**న్యూఢిల్లీ,**

పడకేసిన పోలవరం పనులను కార్యరూపం దాల్చేలా పనిచేస్తున్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఅన్నారు. 2026 మే నెల చివరి వరకు 28,946 మందికి రూ. 900 కోట్లతో పునరావాసం కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 మార్చి వరకు పోలవరం నిర్వాసితులను పునరావాసం పూర్తి చేస్తామని తెలిపారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ డిజైన్స్ అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పోలవరం పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణానికి ఇచ్చే ప్రతి రూపాయిను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రధాని చేతుల మీదుగా పోలవరాన్ని జాతికి అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరంను గత ప్రభుత్వం హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశిరచిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేయి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు. కేంద్రం హెచ్చరికలను పట్టించుకోకుండా జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో అడ్డుకుంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తించాలి. 900 కోట్ల వ్యయంతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొత్తగా చేపట్టాల్సిరావడానికి కారణం జగన్ సర్కార్ నిర్వాకం! గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

## నేను దేవుడునని చెప్పినా అమ్మ నమ్మలేదు

**అందుకే అమ్మను దేవుడి వద్దకు పంపించా**

**ప్రొద్దుటూరు హత్యపై పోలీసుల విచారణలో వెల్లడి**

**పోస్ట్‌మార్టమ్ అనంతరం తల్లి అంత్యక్రియలు పూర్తి**

**కడప,**

మానసిక స్థితి సరిగా లేని కొడుకు చేతిలో కన్నతల్లిని దారుణ హత్య చేసిన ఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపింది. ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్ కు చెందిన లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి దంపతులకు యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే కుమారుడు. ఒక్కడే కుమారుడు కావడంతో చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుకున్న దంపతులు యశ్వంత్ కుమార్ ను బీటెక్ వరకు చదివించారు. బీటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు యశ్వంత్ కుమార్ కు ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే ఒక్కడే రూమ్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు యశ్వంత్ కుమార్. యశ్వంత్ కుమార్ నెల ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బు పంపించేవారు. అయితే, ఇటీవల యశ్వంత్ కుమార్ మానసిక స్థితిలో మార్పు గమనించిన తల్లిదండ్రులు యశ్వంత్ కుమార్ ను పలుమార్లు ఇంటికి రమ్మని పిలిచినా రాలేదు. కేవలం డబ్బులు పంపించమని మాత్రమే యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని పోలీస్ విచారణలో చెప్పినట్లు సమాచారం.. తాజాగా ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న యశ్వంత్ వచ్చిన వెంటనే తాను అడిగిన డబ్బు ఎందుకు పంపించలేదని, తాను ఒక దేవుడునని తాను అడిగినప్పుడు డబ్బు పంపించాలంటూ తల్లితో గొడవపడినట్లు సమాచారం. ఇంట్లోనే పక్క గదిలో స్నానం చేస్తున్న తండ్రి భాస్కర్ ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ పక్క గదిలో నుండి బయటకు వస్తున్న క్రమంలో తండ్రిని లోపలికి నెట్టి బయట గడియ పెట్టేశాడు.. ఆ తర్వాత తల్లి లక్ష్మీదేవిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని వంట రూమ్ నుంచి ఈడ్చుకుంటూ బయట వరండాలో పడేసి తన గదిలోకి వెళ్లి యశ్వంత్ తలుపులు వేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇంటి వద్దకు వచ్చి తలుపులు పగలగొట్టి యశ్వంత్‌ను అదుపులోకి తీస్తున్నారు.అయితే, తాను ఒక దేవుడిని.. ఈ విషయం తన తల్లికి చెప్తే నమ్మడం లేదని, అందుకే దేవుడు వద్దకే పంపించాను అంటూ యశ్వంత్ కుమార్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. యశ్వంత్ మానసిక స్థితిపై పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లో యశ్వంత్ పెరిగిన పరిస్థితులు.. గతంలో ఇతని మానసిక స్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లక్ష్మీదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పడంతో సోమవారం ఉదయం లక్ష్మీదేవి మృతదేహానికి బంధువులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హంతకుడైన కొడుకును తలకొరువి పెట్టడానికి పంపించాలంటూ పోలీసులను తండ్రి భాస్కర్ కోరారు.

## ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

**ముంబయి,**

విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్శించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సి సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు. శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్‌ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్‌ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## పేటబషీరాబాద్ యువతి ఆత్మహత్య

**పెదనాన్న శ్రీనివాస్ అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**

**హైదరాబాద్,**

హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని శుక్రవారం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. 'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ముత్తుకూరులో ఆటోలతో ర్యాలీ

**నెల్లూరు,**

నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్దిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్దిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ది చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

## డ్రెస్సింగ్ రూమ్‌లోనే తమ అసలైన ట్రోఫీలు

డ్రెస్సింగ్ రూమ్‌లోనే తమ అసలైన ట్రోఫీలు ఉన్నాయని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతోనే ఆసియా కప్ 2025 ట్రోఫీని స్వీకరించలేదని చెప్పాడు. ఇది అప్పటికప్పుడు మైదానంలో తీసుకున్న నిర్ణయమని, తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే పాకిస్థాన్‌తో తొలిసారి ఫైనల్ జరగ్గా టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఒకే ఎడిషన్‌లో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా 9వ ఆసియా కప్ టైటిల్‌ను టీమిండియా ముద్దాడింది. మ్యాచ్ అనంతరం ట్రోఫి ప్రెజెంటేషన్, మెడల్స్ స్వీకరించే కార్యక్రమం దాదాపు గంటరన్న ఆలస్యంగా ప్రారంభమైంది. చివరికి టైటిల్‌తో పాటు మెడల్స్ స్వీకరించేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్‌సిన్ నఖ్వీ ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధ్యక్షుడిగా ఉండటంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన అధికారుల చేతుల మీదుగా టైటిల్ స్వీకరించలేమని భారత్ స్పష్టం చేసింది. దాంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్స్, రన్నరప్ మెడల్స్ ప్రధానంతో ట్రోఫీ ప్రెజెంటేషన్ కార్యక్రమం ముగిసింది. దాంతో సూర్యకుమార్ యాదవ్ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడలేదు. విజయానంతరం అభిషేక్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ట్రోఫీ నిరాకరించడానికి గల కారణాన్ని వెల్లడించాడు. అంతేకాకుండా తన మ్యాచ్ ఫీజును భారత ఆర్మీ కోసం ఇవ్వాలని నిర్ణయించుకున్నానని తెలిపాడు. 'నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి ఛాంపియన్‌గా నిలిచిన జట్టు ట్రోఫీని అందుకోకపోవడం చూడలేదు. నాకు తెలిసి ఇదే తొలిసారి అనుకుంటున్నా. చాలా కష్టపడి మేం ఈ విజయాన్ని సాధించాం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారి భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నిర్వహించొద్దు

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు

భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ పెట్టడం అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఒకప్పుడు క్రికెట్ దౌత్యానికి మార్గంగా ఉండేదని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారిందన్నారు. ఇరు జట్ల మధ్య పోరు ఉద్రిక్తతలకు దారి తీస్తోందని వ్యాఖ్యానించారు."ప్రతిసారి ఐసీసీ టోర్నీల్లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అవసరం లేదు. ఈ మ్యాచ్ జరుగుతుంది కాబట్టే ఐసీసీకి భారీగా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం 2023-27 బ్రాడ్‌కాస్ట్ హక్కుల విలువ సుమారుగా 3 బిలియన్



డాలర్లుగా ఉంది. ఐసీసీ బ్యాలెన్స్? షీట్?కు భారత్ - పాక్ మ్యాచ్‌లే కీలకం. కానీ ఇప్పుడైనా ఈ ట్రెండ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలి. వచ్చే టోర్నీల్లోనైనా ప్రతిసారీ జరుణట్లను తలపడే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి తగ్గిపోతుంది" అని అన్నారు.ఒక పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్?తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆసియా కప్‌లో ఏసీసీ నిబంధనల ప్రకారం టీమ్‌ఇండియా పోటీలో పాల్గొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఐసీసీ షెడ్యూల్‌పై అథర్టెన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు



చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ఆసియా కప్?లో భాగంగా వరుసగా భారత్ - పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు మ్యాచ్‌ల్లో వివాదాలు తలెత్తగా ఫైనల్లో పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ భారత మహిళల జట్టు పాకిస్తాన్?తో తలపడింది. ఆదివారం జరిగిన మ్యాచ్?లో 88 పరుగుల తేడాతో పాకిస్తాన్?ను మట్టికరిపించింది. రిచా ఘోష్, హర్లీన్‌లు రాణించడంతో మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని చుట్టేసింది. టోర్నీలో హర్మన్‌ప్రీత్ జట్టుకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం.ఇదిలా ఉండగా భారత మహిళల వన్డేకప్?లో? సంచలనం సృష్టించిన క్రాంతి గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్?, పాక్? మధ్య జరుగుతున్న చర్చలన్నింటినీ తాను పట్టించుకోనని స్పష్టం చేసింది. 'నా విధి బౌలింగ్? చేయడం, నేను నా పని మీద మాత్రమే దృష్టి పెడతాను.' అని మ్యాచ్? తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్?లో క్రాంతి గౌడ్? అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని చిత్తుచేసింది.మొదట భారత్ 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్. రిచా ఘోష్ కీలక ఇన్నింగ్స్ ఆడింది. జెమీమా, ప్రతీక రావల్ చక్కగా రాణించారు. క్రాంతి గౌడ్, దీప్తి శర్మ విజృంభించడంతో ఛేదనలో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. ఈ పోరులో సిద్రా అమిన్ పోరాటం ఏమాత్రం సరిపోలేదు.



## విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

### వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!



భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభమన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజా×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు.



"అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు.విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజా×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది.కెప్టెన్సీని శుభమన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది.మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు.



అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ %ఐం% ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా %ఐం% ఆస్ట్రేలియా %20×% టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

## టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్

కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%ూహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30



బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత



తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి.ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. %ఖూ% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు. 2024%-%25 సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విల్ పటేల్ ఆరు ఇన్నింగ్స్‌లలో 78.75 సగటు, సుమారు 229.92 స్ట్రైక్ రేట్‌తో 315 పరుగులు సాధించి వార్తల్లో నిలిచాడు. ఉర్విల్ పటేల్ 50 టీ20 మ్యాచ్‌లలో 1,230 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపింగ్‌లో, అతను 37 క్యాచ్‌లు తీసుకున్నాడు. ఆరు స్టంపింగ్‌లు చేశాడు.

# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు

## ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసిందీ లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు

### సిసిఐ ద్వారానే నేరుగా కొంటాం

### 122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు

### కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్

**న్యూఢిల్లీ,**

: తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

# పైడితల్లి సిరిమానోత్సవం ప్రారంభం

### వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

### బొత్స దంపతులకు తప్పిన ప్రమాదం

**విజయనగరం,**

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం ఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ అమ్మవారి సిరిమాను ముందుకు సాగుతోంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు. ఇదిలావుంటే పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కూర్చుకున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త బొత్స సత్యనారాయణ కుటుంబానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. బొత్స కుటుంబం విజయనగరంలో శ్రీ పైడితల్లి సిరిమానోత్సవం చూస్తుండగా వేదిక కూలింది. బొత్స కుటుంబంకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయగా.. సిరిమానోత్సవం ప్రారంభమైన కాసేపటికే వేదిక ఒక్కసారిగా కూలింది. ఈ ఘటనలో బొత్స కుటుంబ సభ్యులకు ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిరిమానోత్సవ తిలకానికి ప్రత్యేకంగా అర్బన్ బ్యాంక్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన వేదిక అకస్మాత్తుగా కూలిపోయింది. శ్రీ పైడితల్లి సిరిమానోత్సవంలో వేదిక కూలడంతో ఎస్సై అశోక్, మరో చిన్నారికి గాయాలు అయ్యాయి. ఇద్దరిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. బొత్స కుటుంబ సభ్యులు కూర్చున్న ముందర వేదిక ఒక్కసారిగా కూలింది. దాంతో బొత్స, ఆయన సతీమణి ఝాన్సీ లక్ష్మి ఒక్కసారిగా షాక్ అయ్యారు. అక్కడికి సెక్యూరిటీ రాగా.. తనకు ఏమీ కాలేదని, కింద పడిన వారికి సాయం చేయండని బొత్స సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాసిరకంగా వేదిక ఏర్పాటు చేశారని వైసీపీ నేతలు ఆరోపణలు చేశారు. సిరిమానోత్సవానికి అనుగుణంగా ఏర్పాటైన వేదిక మౌలికంగా బలహీనంగా ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని పలువురు విమర్శిస్తున్నారు.

# ప్రేమే వివాహం చేసుకున్న చెల్లి

### యువకుడిని కత్తితో పొడిచి చంపిన సోదరుడు

**గుంటూరు,**

'ప్రేమ వివాహం' మరో యువకుడి ప్రాణాలను బలిగొంది. ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు యువకుడిపై యువతి సోదరుడు కత్తులతో దాడి చేసి హతమార్చాడు. ఈ ఘటన గుంటూరు జిల్లా పొన్నూరు రోడ్‌లో చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న లాలాపేట పోలీసులు.. మృతదేహంను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యువతి సోదరుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ శాఖలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేస్తోన్న కుర్రా గణెళిశ్ అనే యువకుడు కొలకలూరుకి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి తరవాత రక్షణ కోరుతూ గుంటూరులోని నల్లపాడు పోలీసులను గణెళిశ్ ఆశ్రయించాడు. దాంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిచి మాట్లాడారు. తన సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడని గణెళిశ్‌పై యువతి సోదరుడు కక్ష పెంచుకున్నాడు. అంతా సద్దుమణిగిందని అనుకునే లోపే యువతి సోదరుడు తన ఇద్దరు స్నేహితులతో కలిసి కత్తులతో గణెళిశ్‌పై దాడి చేసి చంపేశాడు. ఈ ఘటనతో గణెళిశ్ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# జగన్ ర్యాలీకి అనుమతి ఇవ్వలేం: విశాఖ సిపి

విశాఖపట్నం,

విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. జగన్ పర్యటన రోజే విశాఖలో మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ ఉంది. మ్యాచ్‌కు జనం భారీగా హాజరయ్యే అవకాశమున్నందున పోలీసు బందోబస్తు అందించాల్సి ఉంది. విశాఖ నుంచి జగన్ రోడ్ మార్గంలో మాకవరపాలెం వెళ్లే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వైకాపా శ్రేణులు ర్యాలీగా వెళ్తే జాతీయ రహదారి బ్లాక్ అవుతుంది. రోడ్ బ్లాక్ అయితే తమిళనాడులో విజయ్ ర్యాలీలో జరిగినట్టు తొక్కిసలాట జరగవచ్చు. ప్రజల భద్రత దృష్ట్యా ఆయన పర్యటనకు అనుమతి ఇవ్వలేము. ఇదే విషయాన్ని నేరుగా వారికి లేఖలో తెలియజేస్తున్నాం అని సీపీ తెలిపారు.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు


: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భారీ ్గ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది.



# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్‌ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు.






# గృహిణి అని గర్వంగా చెప్పండి


## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు.



# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు,



# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.



# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

అక్షరకలం ప్రతినిధి

నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. మంగళవారం రోజు మద్దూర్ మండలం, పెద్దిర పాడు గ్రామంలోని కె జి సి వి పాఠశాలలోలి విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను, మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై-ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్... ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం. సెల్ ఫోన్ లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.






### విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు:

నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్

# కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల.





నారాయణపేట, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07, (అక్షర కలం)

నారాయణపేట జిల్లాలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ధన్వాడ, మరికల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు రైతులు సాగుచేసిన పంటలకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేశారు. మరికల్ మండలంలోని రైతులు సాగు నీటిని పంట పొలాలకు సద్వినియోగం చేసుకుంటున్నారు.

# పిట్టంపల్లి లో యువతీ అదృశ్యం

చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి



నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన యువతి అదృశ్యం అయ్యింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి లావణ్య (33) హైదరాబాదులో సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది ఆరు నెలలుగా ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉంటుందని అక్టోబర్ 6వ తేదీ ఉదయం 8 గంటలకు ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా పోయిందని, లావణ్యకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్లో ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది బంధువుల, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఎటువంటి సమాచారం లేకపోవడంతో గోదావరి జిల్లా సంతపేటకు చెందిన రవిచంద్ర (32) కుటుంబం పై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి సింగిరెడ్డి సత్తిరెడ్డి ఫిర్యాదు ఇవ్వడంతో చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అకాల వర్షాలతో అన్నదాతలు అపారనష్టం...

కొల్చారం, అక్టోబర్ 07 (అక్షరకలం):-

పంట నష్టం అంచనాల్లో మెదక్ జిల్లాలోని కొల్చారం మండల మంజీరా నది పరివాహక గ్రామాల రైతులు ఏం పాపం చేసుకున్నారు. ఈ వానకాలం సీజన్ నుంచి మంజీరా నది ఉగ్రరూపంతో ప్రవహించి ఎనగండ్ల, ఏటిగడ్డ మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, సంగాయిపేట, చిన్నగంపూర్ గ్రామాల శివారులోని వందలాది ఎకరాల వరి





పంట నష్టానికి గురైంది. భారీ వర్షాలకు వరదలు రావడంతో పంట పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. ఎక్కడికక్కడ పంట కాలువలు తెగి పోయాయి. ఇసుక మేటలు వేయడంతో వందలాది ఎకరాల వరిచేలు వరదల పాలయింది. ఇటీవల మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ గన్ పూర్ మండలాల్లో కేంద్ర బృందాలు పర్యటించి పంట నష్టం వివరాలు సేకరించారు. కానీ కొల్చారం మండలంలో మాత్రం రైతుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. జిల్లా అధికారులు కూడా పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భారీ వర్షాలు, వరదలతో కొల్చారం మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.



# కోయిల్ సాగర్ కాల్వలో పడి వృద్ధుడు మృతి.


నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07, (అక్షర కలం)



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని కోయిల్ సాగర్ కాల్వలో పడి వృద్ధుడు మోతిరామ్ (60) చనిపోయిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.మరికల్ ఎస్సై రాములు స్థానిక విలేకరులతో సమావేశంలో మాట్లాడాతు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# గురుకుల పాఠశాల విద్యార్థి అనుమానాస్పద మృతి.

అక్షర కలం/ ప్రతినిధి:



హుస్నాబాద్ మండలం జిల్లలగడ్డ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి సనాధుల వివేక్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది మృతుడు సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ కుమారుడు సమాచారం ప్రకారం దసరా సెలవుల తర్వాత నిన్న ఉదయం వివేక్ ను తండ్రి సత్యనారాయణ తన కుమారుడిని హాస్టల్లో దింపి వెళ్లిపోయాడు ఈరోజు ఉదయం విద్యార్థి గదిలోపల మృతి చెందినట్లు పాఠశాల సిబ్బంది గుర్తించారు ఈ సంఘటనపై స్కూల్ సిబ్బంది వెంటనే పోలీసులకు





సమాచారం అందివ్వడంతో హుస్నాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతికి గల కారణాలు తెలియకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు వివేక్ మృతి పట్ల తల్లిదండ్రులు విచారణ వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు ఈ సంఘటన స్థానికంగా అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది దీనిపై సమగ్ర విచారణ జరిపి మృతికి గల కారణాలు తెలుసుకొని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇంద్రకీలాద్రికి దసరా ఆదాయం

## 1030 కోట్లు దాటినట్లు అధికారుల వెల్లడి

విజయవాడ

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర ఆలయానికి రికార్డు స్థాయి హుండీ ఆదాయం వచ్చింది. దసరా నవరాత్రుల 11 రోజుల హుండీని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. 2025 దసరా హుండీ ఆదాయం రూ. 10.30 కోట్లు దాటింది. గత సంవత్సరం కంటే ఈ ఏడాది హుండీ ఆదాయం కోటి రూపాయలు ఎక్కువగా వచ్చింది. 2024 దసరా హుండీ నగదు రూ.9.32 కోట్లు కాగా.. 2025లో రూ.10.30 కోట్ల ఆదాయం చేరింది. రెండు రోజుల పాటు హుండీ లెక్కింపులు నిర్వహించారు ఆలయ అధికారులు. మొత్తం 106 సంచులు, 480 హుండీలు తెరచి లెక్కించారు. మొదటి రోజు హుండీ ఆదాయం రూ.3.57 కోట్లు, రెండో రోజు రూ. 6.73 కోట్ల ఆదాయం చేరింది. మొత్తం బంగారం 387 గ్రాములు, వెండి 19 కేజీలు 450 గ్రాములు వచ్చింది. పలు దేశాల నుంచి విదేశీ కరెన్సీ ఇచ్చారు. భక్తుల విరాళాలతో అమ్మవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయికి చేరింది. ఈ మేరకు విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

# సమాచార హక్కు చట్టంపై నిర్వహించే సదస్సు కరపత్రంను మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మాజీ ఛైర్మెన్ జస్టిస్ డా. జీ.చంద్రయ్య ఆవిష్కరించారు.



అక్షర కలం/ ప్రతినిధి:

మంగళవారం హైదరాబాదులో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం కోసం తెచ్చిన సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చట్టం పై అవగాహన కల్పించేందుకు సమాచార హక్కు పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి 2009 నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ ను అభినందించారు. ఈ నెల 12 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం పై నిర్వహించే సదస్సుకు విద్యావంతులు, విద్యార్థులు, మహిళలు, యువకులు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రటరీ జనరల్ డా. పీ.ధర్మరాజు, మేఖల శ్రీహరి, కంజర శ్రీను, దేవరకొండ యాదగిరి, మాధరబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మాఫియాను నడిపిందే జగన్

## తంబళ్లపల్లి కల్తీ మద్యంలో ఎవరున్నా వదలం

## మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

విజయవాడ,

ఏపీలో మద్యం మాఫియా తయారు చేసింది మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కాదా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌతాఫ్రికాలో వైసీపీ పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా..? అని నిలదీశారు. మంగళవారం కృష్ణా జిల్లాలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తంబల్లపల్లి కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలు అన్నింటినీ బయటకు తీస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఎంతటి వాళ్లు ఉన్నా విడిచి పెట్టం, అవసరమైతే పీడీ యాక్ట్‌లు కింద కేసులు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తంబల్లపల్లి వద్ద కల్తీ మద్యాన్ని గుర్తించింది తమ ఎక్సైజ్ శాఖ అధికారులేనని స్పష్టం చేశారు. నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తున్నామని.. కాబట్టే కల్తీ మద్యాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ వాళ్లు ఇద్దరు ఉన్నారని తెలిసిన వెంటనే.. ఆ ఇద్దరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయించామని గుర్తుచేశారు. కల్తీ మద్యంపై శాఖాపరంగా సమగ్ర విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. అత్యున్నత ప్రమాణాలతో మద్యాన్ని పరీక్షించిన తర్వాతనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక హనుమాన్ వాడ లో, ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని వరంగా ఇచ్చినా, మన మహా ఋషి 'ఆదికవి'మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా,ఆ మహర్షి గుడి దగ్గర పూజ కార్యక్రమములో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమములో నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓ.బి.సి సెల్ అధ్యక్షులు గొల్ల క్రిష్ణయ్య గారు, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరీష్ ,మరికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూప చెన్నయ్య గారు, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిమోని రామకృష్ణ, బొంత మోగులయ్య, కుర్నాలి రాజు, బోయ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో 16 గొర్రెలు మృతి .



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07,( అక్షర కలం)**



నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని యంనోన్ పల్లి గ్రామానికి చెందిన కురువ మహేష్ గొర్రెలను సొంత గ్రామానికి రోడ్డు పక్కన నుండి గొర్రెలను తరలిస్తుండగా టీఎస్ 31 కి 1446 %×%10 బండి హైదరాబాదు నుండి మహబూబ్నగర్ కు వెళుతుండగా అదుపుతప్పి పది గొర్రెలను తొక్కుకుంటూ చెట్టుకు గుద్దడం జరిగింది. దీంతో 16 గొర్రెలు అక్కడికక్కడే చనిపోయాయి. ఈ ప్రమాదం జడ్చర్ల గొల్లపల్లి దగ్గర జరిగింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.

# ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం మీద స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(అక్షర కలం)**

నారాయణపేట మండలం అపక్ పల్లి టు కోటకొండ డబల్ రోడ్డు మీద ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు డ్యామేజ్ కావడంతో కోటకొండ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు వెంకట్రాములు రఫీ నీలి దామోదర్, చెట్ల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోడ్డు డ్యామేజ్ కావడంతో వారు మూడు గంటలు అక్కడే నిలబడి ఫారెస్ట్ అధికారులు వచ్చేవరకు జెసిపి నడిచేది లేదని భీష్మించుకొని కూర్చొని ఆర్ అండ్ బి అధికారులకు సమాచారం ఇచ్చారు, దీంతో ఆర్ అండ్ బి అధికారులు డి ఈ శ్రీహరి ఇ ఇ బాలరాజ్ అధికారులు వచ్చి వారి తో పూర్తి సమాచారం తెలుసుకొని , ఫారెస్ట్ అధికారులైన బీట్ ఆఫీసర్ తో మాట్లాడుతూ ప్రజల ఆస్తుల మీద మీ నిర్లక్ష్యమేంటని సంబంధించిన నిర్లక్ష్యానికి సంబంధించి పూర్తి బాధ్యత తీసుకోవాలని వారు అన్నారు. లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అయిన సత్యం వచ్చి పూర్తి బాధ్యత తీసుకుంటామని సంబంధించిన ఎస్టిమేషన్ ఇస్తామని డిప్యూటీ డి ఈ శ్రీహరి వారికి తెలిపారు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అయిన సత్యం మా పై అధికారులకు



తెలిపి తప్పకుండా దీన్ని రోడ్డు బాగు చేస్తామని అన్నారు, ఈ స్థాయిలో రోడ్డు డ్యామేజ్ జరుగుతున్నప్పుడు



స్పందించిన కోటకొండ సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులను డిప్యూటీ .డి ఈ. %జుజు% లు ప్రత్యేకంగా అభినందించారు ప్రజలు కూడా ఈ రకంగా ప్రజల ఆస్తులు ధ్వంసం అవుతున్నప్పుడు ప్రజలు స్పందించాలని అన్నారు మన ఆస్తులను మనమే రక్షించుకోవాలని వారు అన్నారు, కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు నరసింహ ఉన్నారు.

# ప్రత్యామ్నాయ పద్ధతిలో ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 7 అక్షర కలం ప్రతినిధి :**

మంగళవారం ఆమె కందుకూరు వాగులో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ స్థలాన్ని పరిశీలించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు. చందంపేట, దిండి మండలాలలోని 92 గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్



లైన్ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నదని , అందువల్ల చందంపేట, డిండి మండలాలలోని గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, నీటి ప్రవాహం తగ్గిన వెంటనే పైపులైన్లను పునరుద్ధరిస్తామని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు.







వాగులో వరద నీరు తగ్గిన వెంటనే పైప్ లైన్లను పునరుద్ధరించాలని, అప్పటివరకు ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా తాగునీటి ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని దేవరకొండ ఆర్డిఓ ను ఆదేశించారు. పైప్ లైన్ ల మరమ్మతు, పునరుద్ధరణకు తీసుకునే సమయం, పై నుండి నీటి ప్రవాహం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డిండి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరికృష్ణతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు, సీజనల్ వ్యాధులు, ఓపి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, సిబ్బందిని కేటాయించాలని డాక్టర్ హరికృష్ణ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న ముళ్ళపొదలు, చెట్లను తొలగించాలని ఎంపీడీవోను,తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు . ఈ సందర్భంగా కలెక్టర్ పేషెంట్లతో మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఐటిఐ ని సందర్శించి భవన నిర్మాణం, ఫ్లోరింగ్ పరిశీలించారు. లీకేజీలు కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ ఆర్ డి ఓరమణారెడ్డి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు లక్ష్మీనారాయణ, మహమ్మద్ అక్తర్,నగేష్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలి....- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**మెదక్, అక్టోబర్ 07 (అక్షర కలం):-**



ప్రభుత్వ ,ప్రైవేటుబ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ బ్యాంకు అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా బ్యాంక్ అధికారులతో గూగుల్ మిట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ ఆధారిత జిల్లా అని, ఈ సంవత్సరం అధిక మొత్తం కంటే ఎక్కువగా వర్షాలు పడడం వల్ల ఖరీఫ్-రబి సీజన్లో సమృద్ధిగా పంటలు పండే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ మాసం కల్లా 80 శాతం రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ప్రతి బ్రాంచ్ ను,ప్రతి సెక్టార్ ను టార్గెట్ గా చేసుకొని నిర్దేశించిన రుణాల లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయ ,పారిశ్రామిక, స్వయం సహాయక ,ముద్ర, ఎమ్మెస్ ఎం ఈ , సూక్ష్మ, చిన్న ,మీడియం ఎంటర్ప్రైజెస్, ల నిర్దేశించిన రుణాలను ఆర్బిఐ నిబంధనల మేరకు, ప్రజా అవసరాల కొరకు అందించాలన్నారు. బ్రాంచ్ ల వారీగా బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి నిర్దేశించిన రుణాల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో లీడ్ బ్యాంకు మేనేజర్ డిఆర్డిఏ శ్రీనివాసరావు, బ్యాంక్ అధికారులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధన ప్రవాహాన్ని అడ్డుకోవాలి

## రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి

**అక్షర కలం/ ప్రతినిధి :**

నకిరేకల్లోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన నాయకత్వ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ అభ్యర్థులు ధన, అధికార ప్రభావంతోనే గెలవడం కోసం ప్రయత్నం చేస్తారని, నికరంగా నిస్వార్థంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న అధికార పార్టీల ధన ప్రవాహాన్ని అడ్డుకుని కృషిని సాగించాలని, వివిధ ప్రజా ఉద్యమాలలో, ప్రజా పోరాటాలలో అగ్రగామిగా ప్రజలకు నాయకత్వం వహిస్తున్న ఉద్యమకారులు పై పార్టీల ధన ప్రవాహాన్ని అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి డాక్టర్ పాల్వాయి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో దుర్గం కాంతయ్య, మేడి సైదులు, జిల్లా శేఖర్, యార రామలింగయ్య, ధరణ బోయిన కుమార్,



# స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన.... - జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్....





**మెదక్, అక్టోబర్ 07 (అక్షరకలం):-**

ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు.



# గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్



అక్షర కలం/ భద్రాచలం

మారుమూల ఆదివాసి గిరిజన గూడెంలలో నివసిస్తున్న గిరిజనుల హక్కులకోసంపోరాడినమహనీయుడు జల్ జంగిల్ జమీన్మరియువారికి చెందవలసినహక్కులుని సాధించుకోవడానికి నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులుబాసినపోరాటవీరుడుఅమరజీవి కొమరం భీమ్ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంల °అమరవీరడు కొమరంభీమ్ఎనభై.ఐదువవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలిఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ గిరిజన గోండితెగకు చెందిన కొమరం చిన్ను, సోంబాయి దంపతులకు పొందొమ్మిది వందల ఒక్కటి అక్టోబర్ ఇరవై రెండు న ఆసిఫాబాద్ తాలూకా, సంకెపల్లి గ్రామంలో జన్మించాడని, కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారని, అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను అనగా న్యాయస్థానాలు, చట్టాలు తోసిపొచ్చాడని, నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్, భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించాడని, ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన కొమరం భీం జల్ జంగల్ జమీన్ నినాదానికి ప్రతికగా నిలిచిపోయాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహజీవనం సాగించే ఆదివాసి ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయములో భాగం అని నినాదిస్తూ, పొందొమ్మిది వందల ఇరవై ఎనిమిది నుంచి పొందొమ్మిది వందల నలభై వరకు రణభేరి మోగించిన కొమరం భీమ్ నిజాం సర్కారు గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని, పదిహేను ఏళ్ల వయసులో అటవీక శాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం భీమ్ కుటుంబం కెరమెరి ప్రాంతంలోని సుర్దాపూర్ కు వలస వెళ్లిందని, సాగు చేసుకుంటున్న భూమిని సిద్ధికి అనే జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతని హతమార్చి అస్సాం వెళ్లిపోయాడని, ఐదేళ్లపాటు కాపీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కెరమెరి గ్రామానికి చేరుకున్నాడని, నిజము నవాబు పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్క తాటిపై నడిపించి ఉద్యమం సాగించాడని, భీమ్ కు కుడి భుజంగా కొమరం సూరు కూడా ఉద్యమంలో పాల్గొన్నాడని, వెడ్మా రాము కూడా బిమ్ కు సహచరుడిగా ఉన్నాడని, నిజాం సైన్యం మీద, అటవీ సిబ్బంది పైన కొమరం భీమ్ కొదమ సింహంలా గర్జించాడని, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం భీమ్ స్థావరాలను సైన్యం చుట్టూముట్టగా జోడేఘాట్ అడవుల్లో.పొందొమ్మిది వందల నలభై, అక్టోబర్ ఇరవై ఏడున అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయూజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీం వీరమరణం పొందాడని ఆయన అన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన కొమరం భీముని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు మన వంతు సహకారం అందించి వారికి చెందవలసిన సంక్షేమ పథకాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎస్ ఓ భాస్కర్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి రాజారావు, ఏసీఎంవో రమేష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి సరికాదు ... మాజీ ఎంపీ నామ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి సంఘటనను బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. న్యాయవ్యవస్థపై దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలు సరికాదన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తిపై దాడి ప్రయత్నం జరగడం ఆందోళనకరమని నామ అన్నారు. ప్రజల న్యాయహక్కులను కాపాడే న్యాయమూర్తులపై దాడి ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య గౌరవాన్ని దెబ్బతీసిన చర్యగా అభివర్ణించారు. దాడి యత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమూర్తుల భద్రతను మరింత పటిష్టపరిచి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టడంలో ప్రభుత్వం, న్యాయవర్గాలు, ప్రజాసంఘాలు సమన్వయంతో ముందుకు రావాలని నామ పేర్కొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాకవి వాల్మీకి ఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# గ్రామపంచాయతీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 07 (అక్షర కలం) ప్రతినిధి :



గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నామినేషన్లు మొదలుకొని ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా నామినేషన్ల సందర్భంగా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి రాజ్యాంగపరమైన అంశాల పట్ల పొరపాట్లకు తావివ్వద్దన్నారు . ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాల పట్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో రెండు విడతల్లో ఎన్నికలు జరగనుండగా, మొదటి విడతన సూర్యాపేట డివిజన్ ,అనంతరం హుజూర్నగర్ ,కోదాడ డివిజన్లలో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. మొదటి విడతన సూర్యాపేట డివిజన్లోని 11 మండలాలలో 112 ఎంపీటీసీ స్థానాలు, తదుపరి విడతన కోదాడ, హుజూర్నగర్ లోని 12 మండలాలలో 123 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు . రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మొదటి విడతన అక్టోబర్ 9న, రెండవ విడత ఎన్నికలకు అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులకు, పిఓ లకు, నోడల్ అధికారులకు ఎన్నికల సంఘం ద్వారా హ్యాండ్ బుక్కులు ఇవ్వడం జరిగిందని ,అంతేకాక ఎప్పటికప్పుడు సర్క్యూలర్లు జారీ చేయడం జరుగుతున్నదని, వీటన్నిటిని ప్రతి ఒక్కరు చదవాలని కోరారు. మాస్టర్ ట్రైనర్ రమేష్ జడ్పిటిసి ,ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియ పై పూర్తిస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నోటీసు జారీ చేయటం మొదలుకొని నామినేషన్ల స్వీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని అంశాలను వివరించారు . నామినేషన్ల స్వీకరణ సందర్భంగా, అలాగే నోటిఫికేషన్ జారీలో ఎలాంటి తప్పులు ఎలాంటి కొట్టివేతలు, దిద్దివేతలు ఉండరాదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆదేశాల ప్రకారం 9వ తేదీ ఎంపిటిసి, జడ్పిటిసి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీ తో పాటు, ఓటరు జాబితాను సైతం ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఆర్వోలు, సహాయ రిటర్నింగ్ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ,ఉపసంహరణ, స్వీకరించాల్సిన ధృవపత్రాలు ఇతర అన్ని అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు , జెడ్పి సీఈవో, ఇన్చార్జి డి ఆర్ డి ఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎఫ్ఓ సతీష్, నోడల్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.







# వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ శ్రీ నరసింహా ఐపిఎస్...




సూర్యాపేట అక్టోబర్ 07 (అక్షర కలం) ప్రతినిధి:

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. "మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను పాటిస్తూ.. నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఎస్ఐలు సురేష్, సాయిరాం, అశోక్, సిసి సందీప్, స్పెషల్ పార్టీ, ఎ ఆర్ సిబ్బంది ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న రెడ్ క్రాస్ సొసైటీ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు..

అక్షర కలం /ప్రతినిధి :

గత 20 సంవత్సరాలుగా కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన జంపాల గోపాల్ నల్గొండలో తన చిన్నాన కూతురు ఆశ్రమం కల్పించడంలో తల్లి సాయంతో మంచానికే పరిమితమై దుర్భర జీవితం అనుభవిస్తున్న విషయం లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ అధ్యక్షులు నిమ్మల పిచ్చయ్య గారి ద్వారా తెలుసుకున్న జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి గారు చలించిపోయారు తన వంతు సాయంతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ సభ్యుల సహాయంతో 20వేల రూపాయలతో నిత్యవసర సరుకులు బియ్యం ఉప్పులు పప్పులు మరియు మందులు ఇతర ఖర్చుల నిమిత్తం డబ్బులను వారికి ఈరోజు మంగళవారం మధ్యాహ్నం దేవరకొండ రోడ్ న్యూ మారుతి నగర్ కాలనీ లోని వారి ఇంటి వద్ద అందజేస్తూ అమరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సమాజంలో సాటి మనిషి ఆదుకోవడం మానవ ధర్మమని ఎంత కాలం బతికాము ఎంత సంపాదించాము అనేది ముఖ్యం కాదని ఎంతవరకు మానవతా విలువలతో ఉన్నామనేది చాలా ముఖ్యమని ఈరోజు జంపాల గోపాల్ ని చూస్తుంటే మనసు తరుముకు పోతుందని ఇలాంటి వ్యాధి ఎవరికి రాకూడదని భగవంతుని కోరుకుంటున్నాను గోపాల్ ను అన్ని విధాల సహాయం చేయడానికి లైన్స్ క్లబ్స్ సంస్థలు మరియు రెడ్ క్రాస్ సొసైటీ ముందుంటుందని వీరి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి తన వంతు కృషి చేస్తానని 45 ఏళ్ల వయసులో తల్లితో సేవలు చేయించుకోవాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరమని స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి వారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు లయన్ నిమ్మల పిచ్చయ్య గారు మాట్లాడుతూ గోపాల్ గారి విషయం మిత్రుల ద్వారా తెలుసుకొని ఈ విషయాన్ని అమరేందర్ రెడ్డి గారికి మరియు ఆమంచి రాజలింగం గారికి తెలియజేయడంతో వారు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రావడం అదేవిధంగా లైన్స్ క్లబ్ సభ్యులు కూడా తమ వంతు సహాయానికి ముందుకు రావడం చాలా సంతోషదాయకమని వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు మందడి శంకర్ రెడ్డి ఎర్రమాద అశోక్ మిరియాల యాదగిరి కె వి ప్రసాద్ వీరవెల్లి సత్యనారాయణ వేంపల్లి సాయికుమార్ చెరుపల్లి నవీన్ జగిని పద్మాకర్ జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# - పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం

- అడ్డుకున్న పోలీసులు
- తీవ్రంగా నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు




అక్షర కలం /ప్రతినిధి :

వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం నాడు దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నిం చగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇంజం వెంకట్ స్వామి మాట్లాడుతూ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ చాలా సున్నితమైన, విశాలమైన మనస్తత్వం కలిగినవాడని అన్నారు. వివాదాలకు తావు లేకుండా అందరితో కలుపుగోలుగా మాట్లాడతాడని తెలిపారు. అలాంటి మచ్చలేని నాయకుడిని పరుష పదజాలంతో దూషించడం పొన్నం ప్రభాకర్ దుడుకు స్వభావానికి తార్కానమని అన్నారు. పొన్నం ప్రభాకర్ వెంటనే భేషరతుగా లక్ష్మణ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగల ఆగ్రహా నికి గురికాక తప్పదని ఇంజం వెంకటస్వామి హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు కొలుగూరి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఎనగందుల లక్ష్మీనారాయణ మాదిగ సీనియర్ నాయకులు మారపెల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, వికలాంగుల హక్కుల పోరాట సమితి భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కుమారస్వామి, కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి ఖాతా మల్లయ్య నాయకులు జిల్లాల రమేష్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంపత్ ఎమ్మెస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్, కోహెడ మండల కోఆర్డినేటర్ లింగంపల్లి సత్తయ్య, కో కన్వీనర్ మార్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలి .

అక్షర కలం /ప్రతినిధి:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర నాయకులు కే. నర్సింగ్ గౌడ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోస్టానిక ఎన్నికల సందర్భంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక విషయమై మరికల్ మండల కేంద్రం లో జిల్లా ప్రధాన కార్యదర్శి, డోకూరు తిరుపతి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, నర్సన్ గౌడ్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు,తాజా మాజీ వార్డు సభ్యులు, మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తల సలహాలు, సూచనలతో, మరికల్ మండలంలో భారతీయ జనతా పార్టీ అన్నీ స్థానిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఎక్కువ స్థానాలు గెలవాలని, సూచిస్తూ, పూర్తి స్థాయిలో కార్యకర్తలు ఈ స్టానిక ఎన్నికలకు సిద్ధం కావాలని రాష్ట్ర పార్టీ సూచన మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు, ఎం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శులు, పోలేమోని రమేష్, కే. సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు, వై డి గుప్తా , మోహన్ రెడ్డి, చిన్న కుర్మన్న, వై. తిరుపతి రెడ్డి, నర్సిములు, రాజన్న, శివయ్య, పాపిరెడ్డి, శ్రీరామ్, ప్రతాప్ రెడ్డి, మహేష్ శెట్టి, వెంకటేష్, ఆంజనేయులు, అశోక్, ఓం ప్రకాష్, రాజేష్, గంగాధర్, దేవేందర్, చిత్తనూర్ రమేష్,స్వామి, తాజా మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్, మల్లేష్, నరేష్ కుమార్ రెడ్డి, మహేష్ నరసింహా చారి,నరేష్ పాల్గొన్నారు.



# మారుతున్న సమాజం.. ఎటు పోతుందో రాజకీయం....?

## - పార్టీలు మారిన వారికి తగిన గుణపాటమే ఓటర్లు...?



**కొల్చారం, అక్టోబర్ 06 ( అక్షర కలం ):-**

నాడు ఒక పార్టీ, నేడు ఒక పార్టీ అన్న చందంగా మారుతున్న కొల్చారం మండల రాజకీయ పరిస్థితులను చూసి కొల్చారం మండలం వివిధ గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు పార్టీలు మారితే మా ఇండ్లలోకి వచ్చి ఎలా ఓట్లు అడుగుతారో వారికే అర్థం కావాలని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓట్లేసి గెలిపించేది మేము, పార్టీలు మారేది వాళ్లు అసలు ఎవరిని పిచ్చోలు చేస్తారు ఈ రాజకీయ నాయకులు, వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీలు మారి నాయకులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉందని వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూలు ప్రజలు పార్టీలు మారితే తప్పు అని అంటారు, కానీ పెద్ద పెద్ద రాజకీయ నాయకులు పార్టీలు మారితే వారి పరిస్థితి ఏమిటి.? పార్టీలు మారిన వారిని ఓటర్లు తగిన గుణపాఠం చెప్తామని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

- పార్టీలు మారిన వారికి తగిన గుణపాఠమే ఓటర్లు....?

నిన్న మొన్నటి వరకు ఒక పార్టీలో ఉండి.. వారు చెప్పిన మీటింగ్లకు తీసుకెళ్లి ఎంతో కొంత చాయో నీళ్లు తాపీ మమ్ములను వాడుకున్నారు. ఇప్పుడు పార్టీలు మారిన వారిని ఏం చేయాలి అని వివిధ గ్రామాల ప్రజలు పార్టీలు మారిన రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మారిన నాయకులు ప్రజలకు ఏమని మాట ఇస్తారో... మళ్లీ పార్టీ మారము.. అంటారా లేక... ఓట్లు వేసినంక గెలిచి మళ్ళీ పార్టీ మారతారా... అనే కోణంలో కొల్చారం మండలం ప్రజలు పార్టీలు మారుతున్న రాజకీయ నాయకుల పై తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మొద్దు.. అర్థం కాక ప్రజలను పిచ్చోళ్ళని చేస్తున్నారని అంటున్నారు. వారికి పార్టీలు మారాలని తప్ప ప్రజల సమస్యలు వారికి పట్టవా , గ్రామాల అభివృద్ధి చేయాలని వారికి తెలియదా? ఏం ముఖం పెట్టుకొని మళ్లీ ప్రజల ముందుకు వస్తారో వేచి చూడాల్సిందే..?

# పూలే అంబేడ్కర్ విగ్రహాల వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన





**అక్షర కలం /ప్రతినిధి :**

బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్ గారు మాట్లాడుతూ ు గత 22 నెలలుగా బీసీలు పోరాడి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలన్న రెడ్డి సంఘం నేతల చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు.ఆయన రెడ్డి జాగృతి అధ్యక్షులు మాధవ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తూ ు"మీరు ఐదు శాతం ఉన్నా 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వస్తే, 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వస్తే ఎందుకు కడుపుమంట మీకు?" అని ప్రశ్నించారు."ఖబర్దార్ మాధవరెడ్డి... మా బీసీల పట్ల మీ కుట్రను మానుకోవాలి" అని హెచ్చరించారు.గత 70 సంవత్సరాలుగా బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని గుర్తు చేశారు."ఇప్పుడు జీవో రాకముందే హైకోర్టులో కేసు వేయడం రెడ్డి జాగృతి అధ్యక్షులు మాధవరెడ్డి ఆహంకారానికి నిదర్శనం" అని అన్నారు."మా హక్కులను కాపాడుకోవడం కోసం మేము చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు.మాధవ రెడ్డి వెనుక రాజకీయ పార్టీలకు చెందిన రెడ్డి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారని, వారి ప్రోత్సాహంతోనే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు ఆరోపించారు."బీసీ రిజర్వేషన్లు 42% వస్తే రెడ్లు రాజకీయంగా వెనుకబడతారని భయంతో కుట్ర చేస్తున్నారు" అని అన్నారు.ఇప్పటికైనా రెడ్డి సంఘం నేతలు తమ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్బీసీ విద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్ గౌడ్బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొడిగ లింగస్వామి గౌడ్బీసీ మహిళా సంక్షేమ సంఘం కార్యదర్శి మాధవి గౌడ్బీసీ నాయకులు వెంకన్న గౌడ్బీసీ విద్యార్థి సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు మారపెల్లి నాగరాజ్, శివ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట అక్టోబర్ 07 (అక్షర కలం) ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని కలెక్టర్ అన్నారు. ఆయా పబ్లిక్ అథారిటీలు వారి దగ్గర ఉన్న సమాచారాన్ని పౌరులు కోరితే ఇవ్వాలని ,ఏ పద్ధతిలో సమాచారం కోరితే ఆ పద్ధతిలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, ఎట్టి పరిస్థితులలో తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,డిఆర్డిఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డి.ఎఫ్.ఓ. సతీష్, జిల్లా,మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంటపొలం ఏంపాపం చేసింది...?

**కొల్చారం, అక్టోబర్ 07 ( అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన విట్టడి నరేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి , విట్టడి యశోద భర్త కిష్టారెడ్డి గ్రామ శివారులో చింతల గడ్డ వద్ద పొలం సర్వేనెంబర్ 443/ ఈ 21 గల మా సొంత పొలంలో మా పాలివారు సొంత పొలానికి గడ్డి మందు కొట్టి నష్టం చేశారని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సొంత పొలం ఎకరా పొలం సాగు చేయడానికి సుమారు 60 వేల రూపాయలు ఖర్చు చేయమని , జెసిబి ద్వారా రౌతులను తీయించి , నాటు వేస్తే నాటు వేసిన పొలానికి గడ్డి మందు కొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన తెలిపారు. అధికారులు గ్రామ పెద్దలు స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలని విట్టడి నరేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పంట పొలం ఏం పాపం చేసిందని ఆయన బాధను చెప్పుకున్నారు.



# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ పాతబస్తీ గౌలిపురాకు చెందిన పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.బీఆర్ఎస్ నాయకులు పవన్ రెడ్డి ఆధ్వర్యాన మణికంఠ మహా పాదయాత్ర బృందానికి చెందిన గురుస్వాములు గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ భక్తురాలు భారతమ్మ, పూజారి మల్లికార్జున్ తదితరులు ఎంపీ రవిచంద్రను మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు.గౌలిపురా అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కేరళలోని శబరిమల వరకు తాము జరిపే మహా పాదయాత్రను ఈనెల 11వతేదీన ప్రారంభించవలసిందిగా వారు ఎంపీ రవిచంద్రను కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు.

# నెలకొండపల్లి మండలంలో రెచ్చిపోతున్న ఇసుక ఇసుక మాఫియా ఆగడాలు.



**అక్షర కలం/ పాలేరు:**

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో తరలుతున్న గ్రామ సంపద, అదే అదునుగా డబ్బులు సంపాదించుకుంటున్న కేటుగాళ్లు. పాలేరు నియోజకవర్గంబీ నేలకొండపల్లి మండలం, చెన్నారం, సుదేపల్లి, రామచంద్రపురం, పైనంపల్లి గ్రామాలలో రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా పాలేరు ఏటి నుంచి ఇసుకను సేకరించి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూసుమంచి, ముదిగొండ, ఖమ్మం రూరల్ మండలాలకు తరలిస్తున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక రేటు 6500 నుండి 8000 రూపాయలు పలుకుతుండడంతో లక్ష రూపాయలు దండుకుంటున్న ఇసుక మాఫియా అధికారా యంత్రాంగం మాటున రాజకీయ నాయకుల పేరుతో ఈ ఇసుక దంతా నేలకొండపల్లి మండలంలో జోరుగా సాగుతుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం స్వగ్రామంలో ఇసుక ట్రాక్టర్ 3500 రూపాయలకు అందించాల్సిందిగా గ్రామస్తులు కోరుతుండడంతో ఇసుక డిమాండ్ పెరగడంతో సొంత ఊరి వారికి సైతం ఇసుక అందే పరిస్థితి లేదు. ఒకవేళ ఎవరైనా కొత్త వ్యక్తులు ఈ మాఫియాకి వ్యతిరేకంగా ఇసుక తోలిపే ట్రాక్టర్ పెట్టి తప్పించి చంపుతామని బెదిరింపులు సైతం చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి.ఇది ఇలా కొనసాగితే ఇసుక అందుబాటులో ఉన్న గ్రామాలు సైతం పక్క ఊరు నుండి ఇసుక తెప్పించుకునే పరిస్థి

## సన్నాహక సమావేశంలో మాజీ తాజా ఎమ్మెల్యేలు


**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం స్థానిక రెడ్డి సత్రం నందు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంగా జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కి మరియు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కి జడ్పిటిసి, ఎంపీటీసీ,వార్డు మెంబర్లకు సంబంధించిన దరఖాస్తులను టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ నేతృత్వంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,మగపు రాజు,కొత్త శ్రీనివాస్,నిట్ట రాజ, తదితరులు పాల్గొన్నారు.



# నల్ల కుంట నిండేది ఎలా





**అక్షర కలం, కొండ మల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని నల్ల కుంట ఇప్పటికీ నిండేలా కనబడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు వరకే వచ్చిన వర్షాలకు కుంట నిండాలి. కుంట నిండితే మల్లె పల్లి వాసులకు దాదాపురెండు సంవత్సరాల వరకు నీటి సమస్య ఉండదు. ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి నీటిని రాకుండా అడ్డుకట్ట వేయడం వల్ల నీరు కుంటలోకి రావడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు గౌరికుంట తండా మొత్తం జలమయం కావడం వల్ల అప్పుడు అధికారులు స్పందించి పూడికలు తీయడం వల్ల కొన్ని నీళ్లు మాత్రమే కుంట లొకి వచ్చి చేరుతున్నాయి. అదేవిధంగా పెద్ద పైపులు వేసి అబ్బనోని గూడెం నుంచి వచ్చే నీరు కుంటలోకి వచ్చి చేరేటట్టు చేస్తే కుంట త్వరగా నిండుతుంది అని కొండ మల్లేపల్లి. ప్రజలు కోరుకుంటున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..బొలిశెట్టి రంగారావు



**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాచలంపట్టణంలోనిస్థానికకాంట్రాక్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు బిసి ఐక్యవేదిక సమావేశం బొలిశెట్టి రంగారావుఅధ్యక్షతననిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి భద్రాచలంపట్టణంలో ఉన్నటువంటి అన్ని బీసీ కులాల అధ్యక్షులుకార్యదర్శులు హాజరవ్వటం జరిగింది. ఈ సమావేశంలో స్థానికసంస్థలఎన్నికల గురించిచర్చించడంజరిగిం ది.ఎంతోకాలంగ ాబీసీ లకుఅ న్యాయమేజరుగుతుందని,మనమ ుమనహక్కులనుసాధిం చుకోవడంలో వెనకబడి ఉన్నామని, కాబట్టి ఈ సారి ఎన్నికల్లో మన సత్తా సాటి మన బలం ఎంతో చూపించే సందర్భం వచ్చింది కాబట్టి బీసీలంతా ఒక తాటి మీదకు వచ్చి అక్టోబర్ లో జరగబోయే ఎన్నికల్లో అన్నిచోట్ల మన అభ్యర్థులను నిలబెట్టి, మన ఓట్లు మనమే వేసుకొని మన సత్తా చాటాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తమ్మళ్ళవెంకటేశ్వరరావు (టి వి), కడియం రామాచారి, తాళ్ల రవికుమార్, ఉపాధ్యక్షుల ుఅనుకోదు నరసింహ చారి, సహాయ కార్యదర్శి మేకలమల్లుబాబ ుయాదవ్,కోశాధికారి కోపనాతి శాంతారావు, విజ్జి గిరి రాజాకిరణ్,మరియు ముఖ్యనాయకులుఅన ుమలగంగాధర్రావు ,కొమ్మనాపల్లి ఆదినారాయణ,వాటాడ ిదుర్గారావు,ఏకులరామ చంద్రరావు,రాగంనిర్మల ానందం,గండేపల్లిహనుమంత ారావు, రాజమండ్రిసన్యాసి రావు, తమ్మ జగన్,మల్లాడిచక్ర కి,వేములవెంకటేశ్వరరావు,బ ండారువెంకట్రావు,అప్పలరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల హక్కులపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి ‘

**అక్షర కలం/ ప్రతినిధి :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చిగురుమామిడిలో ధర్నా నిర్వహించారు. బీసీల హక్కులు సాధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, మండలాధ్యక్షుడు రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అడ్డదారి పడుతున్న యువత..





**అక్షర కలం/ ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ శివారులో ఎక్కడ చూసినా కొత్తగా టీ కాఫీ పేరుతో హోటళ్లు వెలిశాయి. ఈ సందర్భంగా పట్టణంలో మరియు పట్టణ శివారులో ఎక్కడ చూసిన కాఫీ టీ హోటల్ లు ఉన్నాయి.పట్టణ శివారులో హోటళ్ళు యువతను ఆకర్షించే విధంగా ప్రత్యేక ఆకర్షణతో హోటళ్లు నిర్మించుకుని ప్రధాన రహదారులే లక్ష్యంగా అడ్డలుగా చేసుకొని హోటళ్ళు నిర్వహిస్తున్నారు.దింతో యువత,మైనర్ పిల్లలు సిగరెట్ తాగాడానికి అడ్డాగా మార్చుకుంటున్నారు. ముందట మాత్రమే టీ కాఫీ సమోసా బిస్కెట్ లాంటివి వెనుక మాత్రం యువతకు కావలసినవి అన్నీ దొరుకుతున్నాయి.అంతే కాకుండా గం జాయి, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసలయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. పట్టణంలో కొందరు యువకులు గ్యాంగులుగా ఏర్పడి పట్టణ శివారులోని తిష్ట వేస్తున్నారు.యువత గ్యాంగ్ లుగా ఏర్పడి గొడవలు జరిగే అవకాశాలు కూడా ఎక్కవ ఉన్నాయి.యువత మైనర్ పిల్లలు అడ్డదారిలోకి చేరకుండా పోలీస్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే పట్టణంలో గంజాయి సరఫరా అవుతుందని యువత తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.హుస్నాబాద్ లో ఇదివరకే గంజాయి కేసులో నలుగురిని అరెస్ట్ చేశారు. యువత పైన పిల్లలు చెడుదారుల పట్టకుండా పోలీస్ ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు కోరుతున్నారు.

## ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు..





**నల్లగొండ అక్టోబర్ 07అక్షర కలం, ప్రతినిధి:**

రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ. ఓ శ్రీనివాస్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ఆర్.ఐ సంతోష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దారుణ దుర్ఘటన

**నల్లగొండ, అక్షర కలం ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని డైట్ క ళాశాల సమీపంలో ఇంటర్ విద్యా ర్థిని దారుణ హత్యకు గురైన సం ఘటన వెలుగు చూసింది. స్థానికు లు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నా యి. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ ప రిధిలోని అన్నారెడ్డిగూడెం గ్రామా ని కి చెందిన విద్యార్థిని (17) జిల్లా కేం ద్రంలోని ఓ కాలేజీ లో ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం చదు వుతోంది. నల్లగొండ మండలం గు ట్టకింది అన్నారం గ్రామానికి చెందిన గడ్డం కృష్ణ అనే యువకుడితో కొం తకాలంగా ప్రేమ వ్యవహారం కొన సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్ర మంలో మంగళవారం డైట్ కళా శా ల సమీపంలోని ప్రియుడి మిత్రుడు ఆటోడ్రైవర్ గదిలోకి ఇద్దరు వెళ్లా ర ని, అనంతరం ఇరువురి మధ్య గొ డవ జరగడంతో అమ్మాయిని కృష్ణ చంపేశాడని స్థానికులు పేర్కొంటు న్నారు. ఆమెపై లైంగిక దాడి జరిగిందని, అ నంతరం హత్య చేశాడని ఆరోపి స్తున్నారు. విషయం తెలుసుకున్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ ఎస్సై సైదులు, పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరిస్తు న్నారు. నిందితుడు గడ్డం కృష్ణను అదుపులోకి తీసుకుని విచారిస్తు న్నారు. మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులకు రాజకీయ సమాధి తప్పదు

### కోర్టులను అడ్డంపెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రంలో అగ్గి రాజేస్తాం

### బీసీ రిజర్వేషన్లు చట్టాన్ని గవర్నర్ ఆమోదింపచేసే బాధ్యత బిజెపిదే

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు వెల్లడి




**నల్లగొండ, అక్టోబర్ 07 అక్షర కలం ప్రతినిధి :**

రాష్ట్ర జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా, రెడ్డి జాగృతికి చెందిన కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను అడ్డం పెట్టుకుని రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే భవిష్యత్తులో బీసీలంతా ఒక్కటై వారిని రాజకీయంగా సమాధి చేస్తారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు హెచ్చరించారు.నేడు నలగొండ జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే సెంటర్ వద్ద బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులపై జరిపిన నిరసన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు మాట్లాడారు.ఉన్న జనాభా కంటే 18 శాతం రిజర్వేషన్లు తక్కువ చేసి 42 శాతంతో బీసీలకు సరిపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, రెడ్డి జాగృతికి చెందిన వారు రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లు చెల్లవంటూ కోర్టులకు వెళ్లారని, ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు గత 80 ఏళ్లుగా 90 శాతం పదవులు అనుభవిస్తూ బీసీల రావలసిన వాటాను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికలు జరగవంటూ బీసీ రిజర్వేషన్ల అమలు కావంటూ కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు అదేపనిగా ప్రచారం గావిస్తున్నారని దీనిని ఎంత మాత్రం సహించబోమని అని ఆయన హెచ్చరించారు. 50 శాతం సామాజిక రిజర్వేషన్లు దాటకూడదని ఎక్కడ లేదని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన నాడే 50 శాతం సీలింగ్ ఎత్తిపోయిందని, బీసీలకు రిజర్వేషన్లు పెంచినప్పుడే 50% సీలింగ్ గుర్తుకు రావడం చాలా శోచనీయమన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంచకుండా కేసులు వేసి బీసీలకు రావాల్సిన వాటాను అగ్రవర్ణాలు తన్నుకపోతే చూస్తూ ఊరుకోమని, బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకుల భరతం పట్టడానికి బీసీలంతా ఐక్యమై రాష్ట్రంలో అగ్గి రాజస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లకు గవర్నర్ ఆమోదముద్ర వేసే బాధ్యత బిజెపి పార్టీ తీసుకోవాలని లేని పక్షంలో రిజర్వేషన్ల పెంచే బాధ్యత బిజెపి తీసుకోవాలని, రిజర్వేషన్లు ఆగిపోతే దానికి బిజెపిదే బాధ్యత ఉంటుందని చక్ర హరి రామరాజు హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలబడాలని, బీసీ రిజర్వేషన్ల అడ్డుకోవాలని రెడ్డి జాగృతి చూస్తుంటే వివిధ రాజకీయ పార్టీలో ఉన్న రెడ్డిలు ఎందుకు ఖండించడం లేదని రెడ్డిలు ఎటువైపో తేల్చుకోవాలని ఆయన హెచ్చరించారు. సమాజంలో ఉన్న చాలామంది రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారు అట్టడుగు హక్కుల కోసం. పోరాటం చేసి అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాటు పడ్డారని వారిని ఎప్పటికీ మేము గౌరవిస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రములో కాసోజు విశ్వనాథము నేలపట్ల సత్యనారాయణ నల్ల సోమమల్లన్న కేశబోయిన శంకర్ ముదిరాజ్ నాకేరేకంటి కాశయ్య గౌడ్ వాసుదేవ్ల వెంకట్నర్సయ్య చిక్కుళ్ళ రాములు కంది సూర్యనారాయణ జువ్వాజి ఇంద్రయ్య గంజి బిక్షమయ్య నేత జెల్ల ఆదినారాయణ వాడపల్లి సాయిబాబా చొల్లేటి రమేష్ ఎరుకల శంకర్గౌడ్ కాసోజు శంకరా చారి డి. శ్రీను డి. వేణు చాగంటి రాము ముదిరాజ్ నల్ల మధు యాదవ్ లాలయ్య గౌడ్ కృష్ణ గౌడ్ దామోదర్ వెంకట్రాములు నాగరాజు జెర్రిపోతుల శంకర్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

# షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున




**నల్లగొండ అక్షర కలం ప్రతినిధి :**

మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ మరియు ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా పాలడగు నాగార్జున, మాట్లాడుతూ సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి, సిజెఐపైకి విసిరే ప్రయత్నం చేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు.సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదు అన్నారు.ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ మాట్లాడుతూ... ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కు సంఘీభావంగా,అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని, ఖండించదగినదని, ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని,స్వతంత్ర న్యాయవ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, సంఘ్ పరివార్ శక్తులు దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పై,న్యాయ సమీక్ష శక్తి పై లౌకికవాద భావనపై దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు.దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం కలిగినవారు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రాజ్యాంగ ధర్మమే అంతిమమైనది.**

**పందుల సైదులు తెలంగాణ విద్యావంతుల వేదిక**

తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్ మాట్లాడుతూ.... దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థపై దాడి జరిగి 24 గంటలు అవుతున్నా ప్రధాన మంత్రి,రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి నోరు మెదపకపోవడం రాజ్యాంగం పట్ల రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఏ పాటి గౌరవం ఉందో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.సనాతన ధర్మం అంటే దాడులు చేయడమా అన్నారు.వందేండ్ల ఆర్ఎస్ఎస్ సంఘపరివార్ శక్తులు నేర్పుతున్నది ఇదేనా అన్నారు.వందేళ్ల ఆర్ఎస్ఎస్ కార్యచరణ న్యాయ వ్యవస్థ పై దాడి చేయడానికి సిద్ధమయిందా.! అన్నారు.ధర్మ పీఠం పై దురాక్రమణ దాడి జాతి విచ్చిన్నానికి నిదర్శనం అన్నారు.సనాతన ధర్మం పేరుతో మను ధర్మాన్ని ప్రతిష్ఠంచదలుచుకొని ఈ దాడులకు తెగబడుతున్నారన్నారు.అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ ధర్మం కంటే ఈ భారత దేశంలో మరేధర్మం గొప్పది కాదన్నారు. రాజ్యాంగ వ్యవస్థను ఉంచదల్చుకోలేకనే ఇలాంటి ఘటనలకు పాల్పడుతుంధన్నారు.షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన మేధావి ఆ వ్యవస్థ మీద కూర్చోవడం బిజెపి జీర్ణించుకోలేకపోతు ఒదన్నారు. భారతదేశాన్ని ఆదునికరించింది.రాజ్యాంగ ధర్మం అన్నసంగతి యాది మరువొద్దు అన్నారు.లౌకిక, ప్రజాస్వామిక,రాజ్యాంగ ధర్మాన్ని కాపాడుకోవాల న్నారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల విలువలు ఉన్నవాల్లు ఒక దగ్గరకు రావాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ,మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గోలి సైదులు ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ బొల్లు రవీందర్ కుమార్ మాల మహానాడు జాతీయ నాయకులు రేఖల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృత భాషలో తొలి కావ్యమైన రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి ఆదికవి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్టోబర్ 07 (అక్షరకలం) ప్రతినిధి :**

మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి దొంగ నుండి ఆదికవిగా మారి సమాజానికి ధర్మాన్ని చాటి చెప్పారన్నారు. శ్రీరాముని జీవిత చరిత్రను, ధర్మ మార్గాన్ని తన రామాయణం ద్వారా సమాజానికి తెలియజేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మహర్షి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఎలాంటి చదువురాని వాల్మీకి తను మహర్షిగా మారి రచించిన రామాయణంలోని భాష ఎంతో సామర్థ్యాన్ని కలిగి



ఉందని, ఆనాటి భాషా సామర్థ్యాలను ఇప్పటికీ మనం వాడుతున్నామన్నారు. ఏ భాష అయినా విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉపయోగించేలా మనం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ధర్మ మార్గాన్ని అనుసరించాలని కోరారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ కె. సీతారామారావు మాట్లాడారు. జిల్లా , మండల అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955